# పరంధామయ్య మాష్టారు!

రచన : శ్రీ కవుల ఆంజనేయశర్మ



(రచయిత)

'నమస్కారం మాష్టారూ! మిమ్మల్ని పాలెం ట్రాన్సుఫర్ చేశారట? చాలా దూరమండీ? రోజూ వెళ్ళి రావడం ఎంతో కష్టం' అన్నాడు ఓ ఆసామీ తోవలో ఎదురుపడి మాష్టారితో.

'అవునోయ్! ఈ మధ్యే బదిలీ చేశారు. మకాం కూడా స్కూలుకి దగ్గరగానే మార్చాలని అనుకుంటున్నాను'- అన్నారు మాష్టారు.

'మీరు వెళ్ళిన దగ్గరనుండి పిల్లలకి అదోలా ఉందండి. కొత్త మాష్టారూ, కొత్త పాలన, మా అమ్మాయి మీ గురించి చాలా విషయాలు చెప్పింది. చదువు చక్కగా చెప్పేవారని. ఆటలూ పాటలూ బాగా నేర్పేవారనీ, ప్రైవేటు మీ దగ్గరే చదవాలంటోంది పంపించమంటారా?' అడిగాడు ఆసామి మాష్టార్ని.

'నేను ఉండే చోటుకు మీ అమ్మాయి వచ్చి చదవాలంటే చాలాదూరం అవుతుందోయ్! అందుచేత ఇప్పుడొచ్చిన మాష్టారి దగ్గరకే పంపించు' అన్నారు పరంధామయ్య.

'ఏం మాష్టారు లెండి ఆయన్ని చూస్తేనే పిల్లలు భయ పడిపోతున్నారు. ఎప్పుడూ చిరాకుగానే కనిపిస్తారట' అన్నాడు ఆసామి!

'చూడూ! నేను ఇప్పుడు చెప్పే క్లాసు, మీ అమ్మాయి చదువుతున్న క్లాసు ఒకటి కాదు. అదీగాక మీ అమ్మాయి చదువులో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోటానికి ఈ మాష్టారి దగ్గరైతే వీలుంటుంది బాగా ఆలోచించు. నన్ను కూడా ఆయనతో చెప్పమంటే చెప్తాను' అన్నారు మాష్టారు.

'సరే' అంటూ వెళ్ళిపోయాడు ఆసామి! అతన్ని విడిచి వీధి చివరికి వచ్చారు పరంధామయ్య మాష్టారు.

'నమస్కారం మాష్టారూ'! అంటూ విద్యార్థి రంగడు ఎదురయ్యాడు. ఏంరా! బాగా చదువుకొంటున్నావా? అన్నారు మాష్టారు.

'ఏం చదువు మాష్టారూ! మీరు వెళ్ళిపోయాక మా అందరికి ఉత్సాహం తగ్గింది. మాష్టారూ! మళ్ళీ మీరు ఈ స్కూలుకి వచ్చేయండి' అన్నాడు రంగడు.

'రంగా! నేను రావడానికి, పోవడానికి నా చేతిలో ఉందా? ఇప్పుడు మీకు వచ్చిన మాష్టారు కూడా ఎంతో మంచి వారేరా! చక్కగా చదువు చెప్తారు. ఆడిస్తారు, పాడిస్తారు. ఆయన్ని చూసి మీ రెందుకు అంటున్నారో అర్థం కావడం లేదు' పరంధామయ్య అన్నారు.

'ఎప్పుడు చూసినా చిరాగ్గా ఉంటారండి! ఆయన చేప్పే పాఠాలు మాకు అర్థంకావు. ఏదో అలా చదువుకుపోతుంటారు' అన్నాడు రంగడు.

'మీరందరు కలిసి 'అర్థం అయేటట్లు చెప్పండి' అని అడగండి! తప్పకుండా చెప్తారు అన్నారు మాష్టారు.

**UNIVERSAL LAUNDROMAT**



Reversible cloth. Washing Machine-
fully stainless steel.
Approved by Quality Control Centre
Phone : 26035
Mfrs. :

**EMPIRE INDUSTRIES**

No. 5, Corporation Shopping Complex
JAIL ROAD, COIMBATORE-641 018

'మాస్టారూ! మేం అందరం ఆఫీసుకు వెళ్ళి మిమ్మల్ని మళ్ళీ ఇక్కడకు వేయమని చెప్పుకొంటే జరిగింది' అమాయకంగా అన్నాడు రంగడు.

'ఒరే! అటువంటి పనులు చేయడం మంచిదికాదు. ఏ మాస్టారు వచ్చినా మీ మంచినే కోరుతారు. మీరందరు మంచిగా వుంటూ, జాగ్రత్తగా చదువుకొని, మంచి పేరు తెచ్చుకోవాలి!' బోధన చేశారు మాస్టారు.

రంగడు నమస్కారంచేసి వెళ్ళిపోయాడు.

X X X

ఆ రోజు తరగతి పిల్లలకు లెక్కల పాఠం చెపుతూ, బోర్డుమీద లెక్క వ్రాస్తున్నారు పరంధామయ్య మాస్టారు.

సుమారు పది గంటలవుతోంది! నలుగురైదుగురు పిల్లలు బిలబిలమంటూ తరగతిలోకి వచ్చారు. 'ఏమంర్రోయ్! ఇలా వచ్చారు?' అన్నారు పరంధామయ్య.

'మిమ్మల్ని చూడాలని' నవ్వుతూ జవాబిచ్చారు పిల్లలు!

లెక్కల పాఠం పూర్తిచేసి, కుర్చీలో కూర్చున్నారు మాస్టారు.

'మాస్టారూ! మిమ్మల్ని చూడటానికి వెడతామంటే మా మాస్టారుకి కోపం వచ్చిందండీ! రుసరుసలాడుతూ అందరూ అక్కడికే పొండి' అని కోప్పడ్డార్ను ఇంట్రవల్ కొట్టగానే. పుస్తకాలు ఇంటి దగ్గరపెట్టి మిమ్మల్ని చూడటానికి వచ్చేశాం' అన్నారు పిల్లలు!

ఆ పసిహృదయాలు తనపై ఇంత ఆప్యాయత ఎందుకు చూపుతున్నారో అర్థంకాలేదు. ఇదంతా ఏనాటి అనుబంధమో అనుకున్నారు మాస్టారు.

'మాస్టారూ! మీరు మాకు ప్రయివేటు చెప్పాలి! చదువుకుంటాం' జాలిగా అన్నారు పిల్లలు.

కొంచెంసేపు ఆలోచించారు మాస్టారు. 'చూడండి! చెప్పడానికి నాకేం అభ్యంతరంలేదు! అయితే దూరంనుండి మీరు రావడం అన్నదే సమస్య! బాగా ఆలోచించండి! మీకు చదువే కావాలి కదా! మీ మాస్టారితో చెప్పి ఏర్పాటు చేస్తా సరేనా? అన్నారు పరంధామయ్య.

'మీరు చెబితే చెప్పండి. లేకపోతే లేదు—' రెప్పలు వాల్చకుండా ఆయనవైపు చూస్తూ అన్నారు పిల్లలు. వాళ్ళ కళ్ళు నీళ్ళు నిండాయి! వారి చూపుల్లో ఏదో చెప్పలేని బాధ ఆయనకు స్పష్టపడింది. ఆయన మనస్సు ఏదో చెప్పినట్లు అయింది ఆ చూపులు చూసి. "సరే" అలాగే చెప్తాను, అన్నారు ఆయన. పిల్లల ఆనందానికి హద్దులేక పోయింది. ఇంతలో బడిగంట 'గణగణ'మని మ్రోగింది! పిల్లలందరితో తరగతి గది వదలి బయటకు వచ్చారు పరంధామయ్య మాస్టారు.